# జనవాహిణి






ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :95 | మంగళవారం 30 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-


## రాజ్యసభ ఎన్నికల


# షెడ్యూల్ విడుదల




స్థానాలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యుల ఎంపికకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 15వ తేదీన నామినేషన్లకు దాఖలు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16వ తేదీగా నిర్ణయించారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరగనుంది. తెలంగాణలో మూడు, ఏపీలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# మీతో మీరే పోటీపడండి..

## ఇతరులతో కాదు: విద్యార్థులకు ప్రధాని మోదీ సలహా



న్యూఢిల్లీ: భారత భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యార్థులే అని ప్రధాని మోదీ అన్నారు. మన విద్యార్థులే మన భవిష్యత్తును నిర్దేశిస్తారన్నారు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని భారత్ మండపంలో ఇవాళ జరిగిన పరీక్షా పే చర్చ( కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనడం తనకు కూడా ఓ పరీక్ష లాంటిందన్నారు. పరీక్షలకు సమయం ఆసన్నమైవుతున్న నేపథ్యంలో ఆ అంశంపై ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యార్థులు చాలా ఇన్నోవేటివ్‌గా మారినట్లు పేర్కొన్నారు. పోటీలు, సవాళ్లు జీవితంలో ప్రేరణగా నిలుస్తాయని, కానీ పోటీ ఎప్పుడూ ఆరోగ్యకరంగా ఉండాలని ప్రధాని అన్నారు. మీ పిల్లవాడిని మరో పిల్లవాడితో పోల్చవద్దు అని, ఎందుకంటే అది వాళ్ల భవిష్యత్తుపై

# ఇదేనా ప్రజాపాలన

### భువనగిరి జడ్పీచైర్మన్‌పై కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై మండిపడ్డ హరీశ్‌రావు



# అధికార మదంతో కోమటిరెడ్డి ప్రవర్తిస్తున్నడు



# మోదీ మళ్లీ గెలిస్తే ఎన్నికలు ఉండవు: ఖర్గే



భువనేశ్వర్: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం వచ్చే చిట్ట చివరి అవకాశమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఈ ఎన్నికల్లో మళ్లీ నరేంద్ర మోదీ గెలిస్తే దేశంలో నియంతృత్వం రాజ్యమేలుతుందని హెచ్చరించారు.
రష్యాను పుతిన్ పరిపాలిస్తున్నట్లుగా,



# కర్ణాటక నుంచి పెద్దల సభకు షర్మిల?

హైదరాబాద్, జనవరి 29 ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల త్వరలోనే కర్ణాటక నుంచి రాజ్యసభకు నామినేట్ కానున్నట్టు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్టు తెలిసింది.ఏఐసీసీకి ప్రధాన కార్యదర్శిగా కూడా షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్టు సమాచారం. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న

## ఆరోగ్యశ్రీ, తెల్ల రేషన్ కార్డులపై

# రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!



రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని అన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో డా.బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు

# మీతో మీరే పోటీపడండి..

## ఇతరులతో కాదు: విద్యార్థులకు ప్రధాని మోదీ సలహా

భావించకూడదని, విద్యార్థుల జీవితాలను మలిచే లక్ష్యంతో పనిచేయాలన్నారు.ఇటీవల భారత మండపంలో జరిగిన జీ20 సదస్సులో దేశాధినేతలు రెండు రోజుల పాటు ప్రపంచ శ్రేయస్సు కోసం ప్రణాళికలు వేశారని, ఇప్పుడు మీరు ఆ వేదికపై కూర్చుని భారత భవిష్యత్తు గురించి చర్చిస్తున్నారని ప్రధాని మోదీ విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. చాలా తెలివైన, కష్టపడే వ్యక్తులను మిత్రులుగా చేసుకోవాలని, అలాంటి ఫ్రెండ్స్‌తో ప్రేరణ పొందాలన్నారు. కెరీర్ విషయంలో చాలా గట్టి నిర్ణయం తీసుకోవాలని, అప్పుడు ఎటువంటి గందరగోళం ఉండదన్నారు.విద్యార్థులు ఎక్కువగా వత్తిడికి లోను కావొద్దు అని, ఎందుకంటే అది వారి సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని, అతిగా దేన్నీ సాగదీయరాదు అని, ఏ విధానంలోనైనా క్రమ పద్ధతిలో పురోగతి సాధించాలని విద్యార్థులతో ప్రధాని మోదీ పేర్కొన్నారు. పేరెంట్స్, టీచర్లు, బంధువులు ఎవరు కూడా విద్యార్థులపై పదేపదే నెగటివ్ పోలికలు చేయకూడదని, ఎందుకంటే అది ఆ విద్యార్థి మానసిక స్థితిపై ప్రభావం చూపుతుందన్నారు. ఆ పోలికల వల్ల మంచి కన్నా చెడు ఎక్కువగా జరుగుతుందన్నారు. విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయకుండా చాలా సున్నిత విధానంలో సంభాషణలు చేయాలన్నారు.టీచర్లు, విద్యార్థుల మధ్య బంధం ఎలా ఉండాలంటే, ఇది కేవలం సబ్జెక్ట్ సంబంధిత రిలేషన్ మాత్రమే కాదు అని, అంతకన్నా ఎక్కువే అన్న భావన విద్యార్థుల్లో రావాలన్నారు. టీచర్లు, స్టూడెంట్ల మధ్య రిలేషన్ చాలా గాఢంగా ఉండాలన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం



చేశారు. తమలో ఉన్న వత్తిళ్లు, సమస్యలు, అభద్రతా అంశాలను విద్యార్థులు చాలా ధైర్యంగా టీచర్లతో చర్చించే రీతిలో వారి మధ్య రిలేషన్ ఉండాలన్నారు. విద్యార్థుల సమస్యలను విని వాళ్ల బాధలను టీచర్లు తీర్చితే అప్పుడు ఆ విద్యార్థులు చాలా ఎదుగుతారని ప్రధాని తెలిపారు.ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమానికి ప్రతి రాష్ట్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులను, ఓ టీచర్‌ను ఆహ్వానించారు. కలా ఉత్సవ్ విజేతలను కూడా ఆహ్వానించారు. %వీఎ+శీజ% పోర్టల్ ద్వారా సుమారు 2.26 కోట్ల మంది విద్యార్థులు ఈ కార్యక్రమం కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

# ఇదేనా ప్రజాపాలన



భువనగిరి జడ్పీచైర్మన్‌పై కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై మండిపడ్డ హరీశ్‌రావు

యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో సాటి ప్రజాప్రతినిధులను అవమానపరుస్తున్న మంత్రుల వైఖరి గర్హనీయమని హరీశ్‌రావు అన్నారు. మొన్న రైతుబంధు రాలేదన్న వారిని చెప్పుతో కొట్టండి అని పిలుపునిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. నేడు అధికారిక కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్‌ను అకారణంగా దుర్భాషలాడటం కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని విమర్శించారు. దుర్భాషలాడింది చాలదన్నట్టు.. పోలీసులకు హుకుం జారీ చేసి బలవంతంగా సందీప్ రెడ్డిని బయటకు పంపిన తీరును ఖండిస్తున్నా అని హరీశ్‌రావు అన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా కోమటిరెడ్డి పోకడలను తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం ఉన్నా.. జడ్పీచైర్మన్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**అసలేం జరిగింది?**

వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని గూడూరు( గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. కాగా, ఇదే సభలో జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడం కాకుండా బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లడం సరికాదని సందీప్ రెడ్డి తెలిపారు. రైతుబంధు అడిగినోళ్లను చెప్పుతో కొట్టాలనడం మంచి పద్ధతి కాదని సూచించారు. సందీప్ రెడ్డి మాట్లాడుతుండగానే మంత్రి కోమటిరెడ్డి మధ్యలో జోక్యం చేసుకొని మాధవరెడ్డి ఒక మహా నాయకుడు.. ఆయన కడుపులో పుట్టిన సందీప్ రెడ్డి ఒక బచ్చా అన్నారు. కనీసం వార్డ్ మెంబర్ గెలిచే స్థాయిలో కూడా ఆయన లేదని వ్యక్తిగత దూషణలకు దిగాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. ఇంతలోనే కాంగ్రెస్ శ్రేణులు స్టేజీపైకి వచ్చి హంగామా సృష్టించారు. సందీప్ రెడ్డిని తోసి వేసి క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అతడిని అక్కడ నుంచి పక్కకు తీసుకెళ్లారు.

# అడ్డ కూలీలుగా సర్పంచులు...
# సర్పంచుల పనితీరు భేష్!

**- గ్రామాల అభివృద్ధిలో వారి కృషి అమోఘం**

**- చాలా మంది సర్పంచులు అప్పులు చేసి అభివద్ధి చేశారు**

**- చేసిన పనులకు ఎంబీలు చేసే బాధ్యత అధికారులదే**

**- బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాం**

**- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి**

<u>వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనవాహిని న్యూస్):</u> జిల్లాలో ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువ లేనిదని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. వారి పనితీరు చాలా బేషుగ్గా ఉందని కొనియాడారు. జిల్లాలో చాలా మంది సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధి కోసం సొంత భూములు అమ్ముకున్నారని, మరి కొందరు అప్పులు చేసి పనులు చేశారని అన్నారు. రేపటితో సర్పంచుల పదవీకాలం ముగుస్తునందున బాగా కష్టపడి పనిచేసిన సర్పంచులను సోమవారం పత్రికా ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అలాంటి సర్పంచులకు సంబంధిత ఇంజినీర్లు, పంచాయతీ అధికారులు ఎంబీ రికార్డులు చేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీరికి పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లినట్లు గుర్తుచేశారు. ఎంతో మంది కష్టపడి గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దారని, కొన్ని గ్రామాల సర్పంచులు అప్పటి ఎమ్మెల్యేల అండతో అక్రమాలకు పాల్పడినట్లు మండిపడ్డారు. ప్రజా మద్దతు లేని అలాంటి వారికి ఎవ్వరి మద్దతు ఉండదని తేల్చిచెప్పారు. బషీరాబాద్ మండలం బాద్లాపూర్ సర్పంచ్ నీలిభాయి అభివృద్ధి చేసి అప్పుల పాలైతే అడ్డమీద కూలీ పనిచేయడం తనను ఎంతగానో బాధించిందని అన్నారు. ఇలాంటి సర్పంచ్ లు జిల్లాలో ఎంతో మంది ఉన్నారన్నారు. ఇలా చాలా మంది సర్పంచులు కూలీ పనులు, వ్యవసాయ పనులు చేశారన్నారు. అధికారులు పదవీ విరమణ చేసిన తర్వాత ఎలాగైతే సన్మానం చేస్తామో అలాగే గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన సర్పంచులను కూడా పదవీ నుంచి దిగిపోయే ముందు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా పౌర సన్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచుల సేవలను ప్రజలు కూడా ఎప్పటికి గుర్తించేకోవాలని కోరారు.



# అధికార మదంతో కోమటిరెడ్డి ప్రవర్తిస్తున్నడు

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**



అధికార మదంతో మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆటవికంగా ప్రవర్తిస్తున్నాడని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. భోజనగిరి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై జరిగిన దాడిపై మండిపడ్డారు. దాడి ఘటనపై ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. భోనగిరి జడ్పీ చైర్మన్‌పై జరిగిన దాడి ఆయన ఆటవిక ప్రవర్తనకు తార్కాణమని విమర్శించారు. రక్షించాల్సిన పోలీసులు సందీప్ రెడ్డిని నెట్టేయ్యడం దారుణమన్నారు.

అత్యుత్సాహం ప్రదర్శించిన రాచకొండ పోలీసులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి హోదాలో ఇంతటి ఆటవికంగా ప్రవర్తించడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. అంతటి అహంకారం ప్రజాక్షేత్రంలో పనికి రాదన్నారు. మంత్రి హోదాలో బుద్ధిగా ఉంటారని జిల్లా ప్రజలు ఆశించారన్నారు. జిల్లా ప్రజలు చైతన్యంతో ఆలోచన చేస్తారన్నారు. ఆయన చేసిన దీక్ష తెలంగాణ కోసం కాదన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి తొలగిస్తారనే పదవికి రాజీనామా చేశాడని.. ఊడిపోయే పదవికి త్యాగాల ట్యాగ్ వేసుకుని ఊరేగుతుండని మండిపడ్డారు. తెలంగాన ఉద్యమ సమయంలో వైఎస్ బూట్లు నాకిండని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి బెడ్రూంలో కాళ్లు పట్టుకొని మంత్రి పదవి తెచ్చుకున్నాడన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ల గురించి మాట్లాడే నైతికత ఆయనకు లేదన్నారు. దివంగత మంత్రి మాధవరెడ్డి అనుచరులకు సిగరెట్లు మోసి బతికిన చరిత్ర ఆయనదన్నారు. 20 ఏండ్ల పాలనలో జిల్లాకు ఆయన ఒరగబెట్టింది ఏమీ లేదని, హామీల అమలుకు ప్రజలు నిలదిస్తుంటే అసహనంతోటే విపక్షాల మీద దాడులు చేస్తున్నారన్నారు. చెప్పుతో కొట్టండి అన్న నోరే చేతులతో నెట్టేదాకా చేరిందన్నారు. వ్యక్తిగతంగా మాట్లాడితే జిల్లాలో తిరగలేవన్నారు. కోమటిరెడ్డి చరిత్ర చాలా ఉందని.. సందర్భానుసారాంగ బయట పెడతామంటూ జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఆరోగ్యశ్రీ, తెల్ల రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!



రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని అన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులతో చర్చించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందని అన్నారు. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# కర్ణాటక నుంచి పెద్దల సభకు షర్మిల ?



హైదరాబాద్, జనవరి 29

ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల త్వరలోనే కర్ణాటక నుంచి రాజ్యసభకు నామినేట్ కానున్నట్టు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్టు తెలిసింది.ఏఐసీసీకి ప్రధాన కార్యదర్శిగా కూడా షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్టు సమాచారం. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏపీలో అధికారపార్టీ వైఎస్సార్సీపీపై దూకుడు పెంచారు.

## తెలంగాణ ఉద్యమంలో గాలన్న సేవలు మరువలేనివి.మాజీ మంత్రి ఈటల



**కరీంనగర్: (జనవాహిణి ఎమ్. కుమార్)**

సైదాపూర్ మండలం, వెంకటేశ్వరపల్లిలో బోడిగ గాలన్న దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించి, శోభ గారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన గాలన్న సంతాపసభలో మాట్లాడుతూ.. శోభ మా ఆడపడుచు. మా ఇంట్లో సభ్యురాలు. శోభ గాలన్న ఎక్కడికి పోయినా కలిసే వెళ్లేవారు. ఆదర్శవంతమైన జంట. వారిని చూసి దేవునికే ఈర్ష పుట్టినట్టుంది. గాలన్న ఉద్యమబిడ్డ. పేదలకు, అణగారిన వర్గాలకు అండగా ఉండాలనే సిద్ధాంతం ఎంచుకున్నారు. ఆ బాటలో పోలీసుల హింసకు గురయ్యారు. అయినా నమ్మిన సిద్ధాంతం వదులుకోలేదు. ఆ తరువాత జాతి ప్రయోజనం కోసం ఎంఆర్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్నారు. శోభ శంకరపట్నం జడ్పీటీసీ గా పనిచేశారు. నన్ను కమలాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలకపాత్ర పోషించిన వారు శోభ గాలన్న. తెలంగాణ ఉద్యమం లేదు అని ప్రచారం చేస్తున్న క్రమంలో ఉత్తర తెలంగాణ భవన్, కరీంనగర్ లో ఎముకలు కొరికే చలిలో బోడిగ శోభ కారంపొడి పట్టుకొని చేసిన తిరుగుబాటు యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని కదిలించింది. తెలంగాణ వచ్చిన తరువాత శోభ ఎమ్మెల్యే అయ్యింది. నియోజకవర్గంలో బండబారి పోయిన పొలాలకు పట్టుబట్టి నీళ్లు తెచ్చింది. మంత్రులను బ్రతిమలాడి నిధులు తెచ్చింది. అందుకు గాలన్న సహకారం మరువలేనిది. శోభక్క గాలన్న ముక్కుసూటుగా ఉండేవారు. అది నచ్చకనే కేసీఆర్ వాళ్లని బయటికి పంపించారు. అయినా వారు చొప్పదండి ప్రజలను అంటి పెట్టుకొని ఉన్నారు. నాది వీరిది 21 ఏళ్ళ అనుబంధం. తెలంగాణ వాదం తక్కువ ఉన్న దగ్గరికి కేసీఆర్ వీరిని పంపించేది. మొత్తం జీవితం ప్రజల కోసం గడిపిన వ్యక్తి గాలన్న. ఆయన అకాలమరణం మమ్ముల్ని బాధిస్తుంది. గాలన్న మరణం తీరని లోటు. గొప్ప చైతన్యవంతున్ని కోల్పోయాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం. గాలన్నకి ఘన నివాళులు అర్పిస్తున్నాం. గాలన్న మరణించి కూడా జీవించే ఉంటాడు. వారి వెంట వృక్ష ప్రదాత జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి బిజెపి నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు

## వ్యవసాయ పనుల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు.

**- పొలం పనుల్లో మేము సైతం**

**- శ్రీ చైతన్య విద్యార్థుల పొలం బాట**





**తాండూర్ జనవరి 29 జనవాహిని ప్రతినిధి :** - వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఆదర్శ నగర్ లో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సోమవారం రోజు పొలం బాట పట్టారు. వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన ఉండాలనే ఆ పాఠశాల అధ్యాపకుల ప్రణాళికలో భాగంగా "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం" నందు జై కిసాన్ జై భారత్ అనే కార్యక్రమాన్ని ఆ పాఠశాల నిర్వాహకులు విజయవంతంగా పూర్తి చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక అవగాహన, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం కోసమే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంను ప్రతి ఏటా నిర్వహిస్తామని చెప్పారు. ఈనెలలో జై కిసాన్ జై భారత్ ను అనే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. వ్యవసాయం అంటే ప్రతి విద్యార్థికి తెలియాల్సి ఉంది అదేవిధంగా రైతులు పడే శ్రమను సైతం విద్యార్థులు స్వయంగా పరిశీలించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో భాగంగా రైతులుగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు నాగరాజు, సాయి రెడ్డి, శివకుమార్ రెడ్డి పాఠశాల యాజమాన్యం తరపున ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు రైతు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులను పొలాల వద్దకు తీసుకెళ్లి పాడిపంటలు, పనిముట్లు, వరి నారుదశ నుండి బియ్యం అయ్యే వరకు జరిగే క్రమాన్ని రైతు అంజిల్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పొలం లోని బురదలో దిగి నాటు వేసే విధానంలో పాల్గొన్న విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎ జి యం వెంకట్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డ్రిల్ బ్యాండ్ బహుకరణ

**- మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్**

**పటాన్చెరు జనవరి 29 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

బీసంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు.. గ్రామ సర్పంచ్ దోమడుగు శంకర్, ప్రధానోపాధ్యాయులు రాజా రామ్ సమక్షంలో మండల కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ డ్రిల్ బ్యాండ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ సేవలను అందిస్తామని తెలిపారు. అలాగే వచ్చే పదవ తరగతి పరీక్షల్లో నల్లవల్లి గ్రామంలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి తమవంతుగా 5000 రూపాయల ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పుల రవి, జనార్దన్ రెడ్డి, గిరిధర్, చంద్రకళ, శోభారాణి, రామ రాజు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రభాకర్, రాజేశం, సత్యనారాయణ,



ఫౌండేషన్ సభ్యులు నవీన్ సాగర్, దేవర్ల కృష్ణ,రాజు పంతులు, బాబు యాదవ్, ఉదయ్ సాగర్ మరియు గ్రామ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘనంగా సన్మానం చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్







**పటాన్చెరు జనవరి 29 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల సర్పంచులకు సత్కారం అందజేసిన జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆయన మాట్లాడుతూవిజయవంతంగా ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవిని పూర్తిచేసిన సందర్భంగామాట్లాడుతూ ప్రజా సేవలో అహర్నిశలు కష్టపడుతూ గ్రామ ప్రజలను గ్రామాన్ని అభివృద్ధి చేసిన సర్పంచులకు సన్మానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు అలాగే పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజాసేవలో ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ఎం పి ఓ సంతోష్ ఎంపీటీసీలు జానా బాయ్ లావణ్య నరేష్ సర్పంచులు గ్రామపంచాయతీ సెక్రటరీలు అధికారులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానం చేశారు సర్పంచులు మాట్లాడుతూ మాకు సన్మానం చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్ ఎంపీడీవో రాములు ఎంపీటీసీలు ఎంపీ ఓ సంతోష్ వివిధ గ్రాముల చెందిన పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎప్పుడు ప్రజల్లో ఉంటామని ప్రజాసేవ చేయడానికి ప్రజల వెంట ఎల్లప్పుడూ ఉంటామని సర్పంచులు తెలపడం జరిగింది మాకు మా గ్రామానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మా ఐదు సంవత్సరాల పాలన లో మేము చేసిన సేవను గుర్తించి మాకు సన్మానించిన జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ కు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# జంతు సంక్షేమ పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జనవరి 29 జనవాహిణి** మానవులుగా మనకు ఉన్న అన్ని హక్కులు మనల్ని బలపరుస్తాయి మరియు మరింత సౌకర్యవంతమైన మరియు సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి మాకు సహాయపడతాయి. కానీ ఈ గ్రహం మీద మనం ఒంటరిగా లేము. మేము ఇతర జంతువులు, ప్రకృతి మరియు మా వాతావరణంతో సహజీవనం చేస్తాము. మానవుల భద్రత కోసం మనకు చట్టాలు ఉన్నట్లే జంతువులకు కూడా చట్టాలు ఉన్నాయి . భారతదేశంలోని ఈ జంతు చట్టాలు జంతువులను నిలబెట్టడానికి మరియు మనుగడకు ఎంతవరకు సహాయపడతాయో చూద్దాం . అదనంగా, జంతు చట్టాలకు మద్దతునిచ్చే మరియు వారి న్యాయం కోసం నిలబడే జంతు సంక్షేమ సంస్థలు భారతదేశంలో ఉన్నాయి . జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం 1960, భారతదేశంలోని జంతు సంరక్షణ చట్టాలకు సంబంధించిన కేంద్ర నియంత్రణ . జంతువులపై అనవసరమైన నొప్పి లేదా బాధలను కలిగించకుండా నిరోధించడం జంతు సంరక్షణ చట్టం యొక్క లక్ష్యం .ఇంకా, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, మరొక కేంద్ర చట్టం, భారతదేశంలోని అడవి పక్షులు, జంతువులు, మొక్కలు మొదలైన వాటిపై జంతు హక్కులకు మద్దతు ఇస్తుంది. వీధి జంతువులకు సంబధించి భారతదేశంలోని జంతు సంరక్షణ చట్టాలుఏదైనా జంతువును చంపడం, అంగవైకల్యం చేయడం, విషప్రయోగం చేయడం లేదా పనికిరానిదిగా మార్చడం శిక్షార్హమైనది. భారతీయ శిక్షాస్మృతి, 1860లోని సెక్షన్ 428 ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. కోడ్ సెక్షన్ 429 ప్రకారం, జంతువు ధర 50 రూపాయల కంటే ఎక్కువ ఉంటే 5 సంవత్సరాల జైలు శిక్ష వర్తిస్తుంది.

జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం - సెక్షన్ 11 ప్రకారం, ఏదైనా వ్యక్తి ఏదైనా విధంగా అనుమతించినట్లయితే, లేదా కొట్టడం, తన్నడం లేదా హింసించినట్లయితే, ఏదైనా జంతువు అనవసరమైన నొప్పి మరియు బాధలకు గురి చేస్తే 50 రూపాయల వరకు జరిమానా చెల్లించవలసి ఉంటుంది. భారతదేశంలో జంతు సంరక్షణ చట్టాల ప్రకారం నేరాన్ని పునరావృతం చేసినట్లయితే , జరిమానా పెరుగుతుంది లేదా 3 నెలల జైలు శిక్ష మంజూరు చేయబడుతుంది. జంతు సంరక్షణ (కుక్కలు) నియమాలు, 2001 పెంపుడు జంతువులు మరియు వీధి కుక్కలకు సంబంధించిన నియమాలను పేర్కొంటుంది. పని చేసే జంతువులు/పశువులకు సంబంధించి భారతదేశంలోని జంతు సంరక్షణ చట్టాలుజంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం యొక్క అధ్యాయం 3 "సాధారణంగా జంతువుల పట్ల క్రూరత్వం"తో వ్యవహరిస్తుంది. సెక్షన్ 11 ప్రకారం, కింది చర్యలు శిక్షార్హమైనవి. శిక్ష రూ.లక్ష వరకు జరిమానా విధించవచ్చు. 25-100 మరియు పేర్కొన్న చర్యలను పునరావృతం చేస్తే గరిష్టంగా మూడు నెలల జైలు శిక్ష.ఏదైనా పనికిరాని జంతువను పనిలో పెట్టుకునే ఎవరైనా , గాయం, బలహీనత, పుండ్లతో బాధపడుతున్నారు. లేదా వృద్ధాప్య జంతువు, పని చేయడానికి - సెక్షన్ 11 (బి)నొప్పి లేదా బాధకు గురిచేసే జంతువును తీసుకువెళ్లే ఎవరైనా - సెక్షన్ 11 (డి) జంతువును పంజరంలో లేదా మరే ఇతర నిర్బంధంలో ఉంచుతుంది, ఇది జంతువును స్వేచ్ఛగా తరలించడానికి తగినంత పెద్దది కాదు - సెక్షన్ 11 (ఇ) అంటు లేదా అంటు వ్యాధితో ప్రభావితమైన తన జంతువును ఏదైనా వీధిలో చనిపోయేలా అనుమతించే జంతువు యజమాని - సెక్షన్ 11 (జే) వికలాంగత్వం, ఆకలి, దాహం, రద్దీ లేదా దుష్ప్రవర్తన కారణంగా నొప్పితో బాధపడుతున్న ఏ వ్యక్తి అయినా జంతువును అమ్మకానికి అందిస్తే - సెక్షన్ 11 (కె)అక్టోబర్ 2014లో, నాన్-బైండింగ్ మార్గదర్శకాలు, భారతదేశంలోని డైరీ యానిమల్స్ నిర్వహణ కోసం నేషనల్ కోడ్ ఆఫ్ ప్రాక్టీసెస్ను భారతదేశంలోని జంతు సంరక్షణ సంస్థల్లో ఒకదానితో సంప్రదించి ప్రభుత్వం విడుదల చేసింది - దీనికి 'వరల్డ్ యానిమల్ ప్రొటెక్షన్' అని పేరు పెట్టారు.

వన్య జంతు హక్కులకు సంబంధించి భారతదేశంలోని జంతు సంరక్షణ చట్టాలు భారతదేశంలోని వన్యప్రాణులకు సంబంధించిన ప్రధాన చట్టాలు వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972 కిందకు వస్తాయి. ఈ చట్టం ఏదైనా అడవి జంతువు లేదా పక్షిని చంపడం, వేటాడటం, ఉచ్చులో పడేయడం, విషప్రయోగం చేయడం లేదా హాని చేయడాన్ని నిషేధిస్తుంది. ఇది ప్రతి రాష్ట్రంలో వన్యప్రాణి సలహా బోర్డుల ఏర్పాటుకు కూడా అందిస్తుంది.

# సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డికి మళ్లీ పట్టం కడదాం...

## - బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనవాహిని న్యూస్):** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి . రంజిత్ రెడ్డి ని రెండవసారి చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు టైగర్ భూమొల్ల .కృష్ణయ్య భీమా వ్యక్తం చేశారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థిని మార్చిఉంటే , టికెట్ కొత్తవారికి ఎవరికి ఇచ్చిన, భారీ మెజార్టీతో వికారాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ గెలిసేదని, అభిప్రాయపడ్డారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అహంకారంతో వ్యవహరించడం, ప్రజల్లో ఆయన పైన తీవ్ర వ్యతిరేకత ఉండటంతో , అలాగే ఆయనకు రాజకీయ అనుభవం లేకపోవడం, పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉండి వికారాబాద్ నియోజకవర్గంలో గ్రూపులు ఏర్పాటు చేయడం, పార్టీ సీనియర్ నాయకులను, ఉద్యమకారులను, విస్మరించడం, వికారాబాద్ నియోజకవర్గాన్ని పైనుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయకపోవడం, పార్టీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకే అధిక ప్రాధాన్యత నివ్వడం, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం, నామినేటెడ్ పోస్టులను వారికే ఇవ్వడం, పార్టీ పదవులు కట్టా పెట్టడం, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కన్నా ,తన వ్యక్తిగత అభివృద్ధికి, ప్రచారానికి, అధిక ప్రాధాన్యత నివ్వడం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ఉద్యమకారులను అవమానపరచడం, ఆనంద్ అహంకారం వల్ల అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం , ఎన్నికల్లో ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం, లాంటి అనేక కారణాలవల్ల ఓటమిపాలు కావడం జరిగిందని, మళ్లీ భవిష్యత్తులో ఇలాంటి లోటుపాట్లు లేకుండా పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, బాధ్యత తీసుకొని రెండవసారి చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ఖాయం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కన్నా ముందే వికారాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి గా ఉన్నా ఆనంద్ ను మార్చాలని, కొత్త వారికి ఇవ్వాలని,జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కూడా మార్చి కొత్తవారికి, సమర్థులకు ఇవ్వాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పైన ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో, పార్టీ ప్రజాప్రతినిధుల్లో, నాయకుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయాన్ని పార్టీ అధిష్టానం గమనించాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ ఆనంద్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా, పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగిస్తే మళ్లీ పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా రెండవసారి భారీ మెజార్టీతో గెలవాలంటే అందర్నీ కలుపుకొని పోవాలని, అన్ని వర్గాల నాయకులకు ప్రాధాన్యత నివ్వాలని, ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత నిస్తే ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో మళ్లీ పార్టీకి పునర్ వైభవం రావాలంటే ఎంపి గారిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు.

# నేటి వరకు జాతీయ జంతు సంరక్షణ పరోత్సవాలు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనవాహిని న్యూస్)**:జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ కార్యాలయం- వికారాబాద్

దేశ వ్యాప్తంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు ఈనెల 14 నుండి 30 వరకు జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ల గార్ల ఆధ్వర్యంలో ఈరోజు కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి మరియు మిగతా జిల్లా అధికారులతో కలిసి జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జంతు హింసకు పాల్పడకుండా, జంతువుల పట్ల కరుణతో ఉంటూ వాటిని సంరక్షించవలసిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని తెలియచేశారు. వికారాబాద్ జిల్లా లో జంతు సంరక్షణ కొరకు సేవచేయు వారికి , స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని, వన్యప్రాణులు కనిపించినట్లయితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించేందుకు సహకరించాలని, పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని అదేవిధంగా పశువులను , జంతువులను రవాణా చేసే క్రమంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలని, వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించి వాటికి ఆహారం, త్రాగునీరు అందించాలని వాటిని హింసకు గురి చేయకూడదని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని కోరుచున్నారు. పెంపుడు జంతువులను అమ్ముట, కొనుట వాటి సంతాన అభివృద్ధి ( బ్రీడింగ్ )చేయడం ద్వారా వ్యాపారం చేయువారు తప్పని సరిగా జంతు సంరక్షణ బోర్డు నుండి రిజిస్ట్రేషన్ పొందాలని సూచిస్తున్నారు. నిబంధనలు ఉల్లంగించినట్లయితే శిక్షార్హులు అవుతారాని తెలియచేస్తున్నారు. అలాగే ప్రజలు తినుబండారాలు కలిగిన ప్లాస్టిక్ కోవర్లను రోడ్డు ప్రక్కన మరియు ఆరు బయట పడేయరాదని, జంతువులు అట్టి ప్లాస్టిక్ కోవర్లు, సంచులు తినడం వలన చనిపోయే ప్రమాదం ఉందని తెలియచేస్తున్నారు.వివిధ గవర్నమెంట్ పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జంతు సంరక్షణ, సంక్షేమం పై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన 6,7,8,9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేసినారు.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ, వికారాబాద్ జిల్లా తరపున స్కూల్ పిల్లలకి జంతు సంరక్షణ పై అవగాహణ కల్పించడం, పక్షుల కొరకు జామూన్, వేప, రావి ఇతర మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహణ కల్పించడం మరియు పశువైద్య క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందని తెలియచేస్తున్నారు. ప్రతీ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితముగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ పౌష్టికాహారం అందాలి

## - నియోజకవర్గ అంగన్ వాడీ సీడీపీఓ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో సీడీపీఓ అధికారుల రివ్యూ మీటింగ్ లో బాలింతలకు, శిశువులకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం మినీ అంగన్వాడీలను అప్గ్రేడ్ చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది అన్నారు. అనంతరం ప్రస్తుతం ఉన్న అంగన్వాడీ కేంద్రాల లోని వసతి సౌకర్యాలను, అద్దె భవనాలను, సొంత భవనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వెంటిలేషన్ సౌకర్యంతో పాటు ప్రభుత్వం నుంచి ప్రతి నెల అందుతున్న గుడ్లు, నూనె, పాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాల వివరాల నివేదికను అందజేయాలని కోరారు. మినీ అంగ్వాడీలను అప్గ్రేడ్ చేయడం వల్ల నియోజవర్గ వ్యాప్తంగా దాదాపు 164 కేంద్రాలకు పైగా ప్రయోజనం చేకూరనుందన్నారు.అప్గ్రేడ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఐసీడిఎస్ అధికారులు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల అప్గ్రేడ్ ధ్రువపత్రాలు ఆయా కేంద్రాల టీచర్లకు సీడీపీఓ ల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి విజేత, సిడిపీఓలు జయలక్ష్మి, తారా, సీతారామ, ఏసీడీపీఓ సలోని, రేవతి, సూపర్వైజర్ లు, నియోజక వర్గ మినీ అంగన్ వాడీ లు పాల్గొన్నారు.





# జిల్లాలో సైబర్ నేరాల పైన ప్రత్యేక దృష్టి....

## - జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనవాహిని న్యూస్):** జిల్లాలో ప్రజలు సైబర్ నేరాలపైన అవగాహనా పెంచుకొని,సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు. –జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి.జిల్లాలో సైబర్ నేరలను తగ్గించాలి అనే సంకల్పం తో జిల్లాలో సైబర్ సెక్యూరిటీ వింగ్ ను మరింత పాటిష్టం చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. వికారాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇంచార్జ్ డి.ఎస్.పి హనుమంత్ రావు, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ గార్ల అద్వర్యం లో జిల్లా లోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో సైబర్ క్రైం కేసులలో అధికారులకు సహాయకారులుగా సైబర్ వారియార్లను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలో సైబర్ సెక్యూరిటీ వింగ్ ద్వారా జిల్లాలోని ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, సైబర్ క్రైం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు మొదలగు విషయాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయి అని, ఆన్లైన్ లో వస్తువులు తక్కువ ధరకు వస్తాయి అని, ఆన్లైన్ లోన్ ఫ్రాడ్స్ ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసాలు చేస్తున్నారు. దయచేసి జిల్లా ప్రజలు సైబర్ నేరాలపైన ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహనను పెంచుకోని సైబర్ నేరస్థుల వలలో పడకూడదు అని జిల్లా ప్రజలందరిని కోరడం జరుగుతుంది, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బులు పోగొట్టుకున్న, వారి నుండి బెదిరింపులకు గురి అయినా వెంటనే పోలీస్ అధికారులకు గాని 1930 నెంబర్ కి లేదా %ఙఙ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో గాని పిర్యాదు చేయాలనీ ఎస్పీ కోరారు

# గోశాలకు లక్ష రూపాయలు విరాళం... బీజేపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 29. జనవాహిణి న్యూస్.**

భారతీయ జనతా పార్టీ నాయకులు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు, బృందావన గోశాలను గోశాల వ్యవస్థాపకులు బసవరాజు కలిసి గోమాతల యోగక్షేమాలు తెలుసుకొని గోశాలకు అవసరమైన వనరుల కొరకు బృందావన గోశాల అధ్యక్షుడుగా కొనసాగుతున్న అభిరుచి మధు గోమాతల కొరకు లక్ష రూపాయలు గోశాలకు ఆర్థిక సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బృందావన గోశాల వ్యవస్థాపకులు బసవరాజు, నంద్యాల పట్టణ అధ్యక్షుడు కాసెట్టి చంద్రశేఖర్, లక్ష్మిరెడ్డి ఉపేంద్ర నాథ్ రెడ్డి సాయిరాం సుదర్శన్ రెడ్డి కేతుపల్లి చంద్రశేఖర్ బలరాం తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల జిల్లా బోర్డర్ చెక్పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఆత్మకూరు డిఎస్పి ఏ.శ్రీనివాసరావు.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 29. జనవాహిణి న్యూస్.**

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు ఇతర జిల్లాల నుంచి అక్రమంగా రవాణాచేయు మద్యం, డబ్బులు, ఏ ఇతర వాటినైనా అక్రమ రవాణా చేయటను అరికట్టడానికి ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు మధ్య బోర్డర్ గా ఉన్న బ్రాహ్మణకొట్కూరు గ్రామ సమీపంలోని రాయల్ ప్యాలెస్ వద్ద ఇంటర్ డిస్టిక్ చెక్పోస్ట్ ను ఏర్పాటు చేయడమైనది. జనవరి 29 సాయంత్రము 7 గంటలకు ఆత్మకూరు డిఎస్పి ఏ.శ్రీనివాసులు రావు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున తో కలసి చెక్పోస్ట్ ను అకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి కర్నూల్ డిస్టిక్ నుంచి నంద్యాల వైపు వచ్చే ప్రతి వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశాలు ఇస్తూ ఏదైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలియజేశారు.



# బాధిత కుటుంబాలకు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. మారేపల్లి సుధీర్ కుమార్లి





సిద్దిపేట:(జనవాహిణి బ్యూరో భానుబాబు ) ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందిన హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బీ ఆర్ ఎస్ కార్యకర్తల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమక ొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. మారేపల్లి సుధీర్ కుమార్.ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు. బీమదేవరపల్లి మండలం లోని మాని క్యాపూర్ గ్రామా నికి చెందిన తల్లపెల్లి నిరంజన్ మరణించగా వారి తల్లి గారు మరియమ్మ కువంగర గ్రామానికి చెందిన అషాడపు పరమేశ్వర్ మరణించగా వారి బార్య మంజులకుఎ ల్కతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల ఆనందం మరణించగా వారి బార్య పెండ్యాల స్వరూప కు ఇన్సూరెన్స్ చెక్స్ ను అందజేశారు ఒక్కొక్కరికి రూ. రెండులక్షల రూపాయల విలువ చేసే చెక్కులను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గారు వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎల్కతుర్తి, బీమదేవరపల్లి మండలాల అధ్యక్షులు మహేందర్ రెడ్డి , గొడిషాల సమ్మయ్య. రవీందర్ రెడ్డి, కండే సుధాకర్ గార్లు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పోందనున్న అధికారులకు ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి: రామగిరిబీ ( జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సోమ వారం జీ .ఎం కార్యాలయము లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సేఫ్టీ జీ.ఎం రామగుండం రీజియన్ గా విధులు నిర్వహిస్తు, ఈ నెల 31 న ఉద్యోగ విరమణ పొందనున్న శ్రీ ఎస్. సాంబయ్య, సివిల్ ఏ.జీ.ఎం క్వాలిటీ మేనేజ్మెంట్ ఆర్.జీ రీజియన్ శ్రీ పీ. ప్రసాద రావు లను అర్జీ -3 జీ.ఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఏ.పీ. ఏ జీ. ఎం శ్రీ కే.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ శ్రీ ఎస్.సాంబయ్య సింగరేణి సంస్థలో 42 సంత్సరాలు, శ్రీ పీ. ప్రసాద రావు 35 సంత్సరాలు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జీ.ఎం లు డి.బైద్య,జీ. రఘు పతి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధ కృష్ణ, ఎన్.రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట



రమణ,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దిన్, సివిల్ డీ.జీ.ఎం పద్మా రాజు,సి. హెచ్.పీ డి.జీ.ఎం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ. రాజా రెడ్డి, క్వాలిటీ అధికారి బీ.వి. సత్యనారాయణ,లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజక వర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**- పలు గ్రామపంచాయితీలు ప్రారంభించిన మంత్రి .**

**- మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు పై పొన్నం ఫైర్.**



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)

రాష్ట్ర రవాణా మరియు బీ, సి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారూ మాజీ హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ బాబు పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మండి పడ్డారు. ప్రారంభోత్సవాలు మేమే చేసుకుంటామంటే నడవదు...హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతటే ముందుకు వెళుతున్నగెలిచిన వెంటనే హుస్నాబాద్ అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ఫోన్ చేశాను. పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన చరిత్ర ఉంది గుర్తుంచుకో.ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తానీలాగా కాళ్ళు మొక్కించుకునే చరిత్ర నాది కాదు.అహంకారం ఉంటే నీ ఇంట్లో పెట్టుకోవాలంటూ సూచనలు...కొత్తకొండ జాతరకు రావాలని పిలిచి శాలువా కప్పి సన్మానం చేశాను.రాజకీయంలో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తిని తెలుసుకోహైదరాబాద్ కు ఇన్చార్జి మంత్రి నైనా ! ,ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అయినట్టుగా హుస్నాబాద్ కు నేను బిడ్డనే.వేసవిలో ఎక్కడ త్రాగునీటి సమస్య ఉండొద్దని అధికారులకు సూచించాను.అన్ని గ్రామ పంచాయతీలలో వాటర్ ప్లాంట్ లు పెట్టిస్తానని కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆరెపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# మున్సిపల్, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

సిద్దిపేట :హుస్నాబాద్( జనవాహిని టి రాజేందర్) విద్యుత్ అధికారులు వెంటనే పది లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి!! హుస్నాబాద్ పట్టణంలోని డిపో వెనుక కాలనీలో సయ్యద్ సమీర్ కుమారుడు సయ్యద్ సాదిక్ అన్వర్ (6 ఆరు సంవత్సరములు ) హై టెన్షన్ వైరు విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయంలో బిఎస్పి పార్టీ నాయకులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించడం జరిగింది. ఇట్టి విషయంలో మున్సిపల్ అధికారులు, స్థానిక కౌన్సిలర్, విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇట్టి మరణం జరిగింది. త్రీఫేస్ విద్యుత్ లైన్లు, 11 కెవి విద్యుత్తు లైను విద్యుత్ అధికారులు తొలగించవలసి ఉన్న తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఇండ్ల పర్మిషన్ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విద్యుత్ అధికారులకు తగు సూచనలు ఇవ్వవలసి ఉన్న నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈరోజు ఆ కుటుంబం మనోవేదనకు కారణమయ్యారు. ఇట్టి విషయంలో మున్సిపల్ అధికారులు విద్యుత్ అధికారులు వారి కుటుంబానికి న్యాయం చేయకపోతే బీఎస్పీ మరియు బీసీ సంఘాల పక్షాన



తీవ్ర ఆందోళనలు చేయడానికి అయినా వెనుకాడ బొమని హెచ్చరించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలగందుల శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బి ఎస్ పి హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు వేల్పుల రాజు హుస్నాబాద్ మండలం ఉపాధ్యక్షుడు రుద్రారం శరత్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయండి

**- పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

పినపాక మండలం దేవనగరం నుండి మద్దులగూడెం గ్రామాల మధ్యలోని ప్రధాన రోడ్డు గత సంవత్సరం క్రితం కొట్టుకుపోవడం తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయా రోడ్డుకు, కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ రాజ్ అధికారులను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం పంచాయతీ రాజ్ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో అత్యవసర సమావేశమైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. వేగంగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టి దేవనగరం నుండి మద్దుల గూడెం ఇబ్బంది కారంగా మారి ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



కరీంనగర్ :(జనవాహిణి బ్యూరో భానుబాబు )

చొప్పదండి మాజీ శాసనసభ్యులు బొడిగె శోభక్క భర్త గాలన్న ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సోమవారం రోజు సైదాపుర్ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. వీరితో డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, గుజ్జుల రాజు తదితరులున్నారు.

# బొడిగే గాలన్న సంతాప సభలో పాల్గొన్న ఈటెల,జై ఎస్ ఆర్



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ రాజేందర్)

హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం వేంకటేశ్వరపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ భర్త బొడిగే గాలన్న సంతాప సభలో మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి(%జీూ=%) పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి,బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులుపాల్గోని సంతాపం తెలిపారు

# జిన్నారం గౌడ సంఘ సొసైటీ అధ్యక్షులుగా యనగండ్ల నరేందర్ గౌడ్

పటాన్చెరు జనవరి 29 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ుబీ



జిన్నారం మండల కేంద్రంలో గీత కార్మిక సంఘం సభ్యులు జిన్నారంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో. యనగండ్ల నరేందర్ గౌడ్ అధ్యక్షులుగా. మెట్టు సురేందర్ గౌడ్. ఉపాధ్యక్షులుగా డైరెక్టర్లుగా గోకర్ శ్రీనివాస్ గౌడ్ గోపగోని రాజు గౌడ్ గోకర్ చంద్రకళ ను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంతో ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న యనగండ్ల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులు పెద్దలు నా మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిన్నారం గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను గౌడ సంఘ అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిన్నారం గౌడ సభ్యులు పాల్గొన్నారు.

## కౌంట్‌డౌన్: 200 రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా 'పుష్ప' రూల్స్ బిగిన్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్... ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవటంతోపాటు తనకు జాతీయ స్థాయి అవార్డు తెచ్చిపెట్టిన చిత్రగా పుష్ప నిలిచింది.. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ది రూల్ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. మేకర్స్ సోమవారం అభిమానులకు మరో అప్‌డేట్ ఇచ్చారు.. మరో రెండు వందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతోందని తెలిపారు.. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయ నున్నారు.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు.



# తెలుగు ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు

**'నా సామిరంగ' బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో అక్కినేని నాగార్జున**

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'.. విజయ్ బిన్ని దర్శకుడుగా పరిచయం అయ్యారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆదరణ అందుకుని బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ఈ నేపథ్యంలో యూనిట్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించింది.. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్ కండిషనల్ లవ్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు , అభిమానులకు ధన్య వాదా లు అని తెలిపారు.. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా మీరు ఎపుడూ ప్రేమను పంచుతూనే ఉన్నారని అన్నారు.. మీ చిరునవ్వే నాకు ధైర్యం, అన్నారు. ఎంతో పాజిటివ్‌గా ఉంటూ మాకు థియేటర్ , రిలీజ్ ఇచ్చిన డిస్ట్రిబ్యూటర్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు.. ఈసినిమా ప్రయాణం చాలా అద్భుతంగా జరిగిందని తెలిపారు. అందరూ ఎంతో ప్రేమతో పనిచేశారన్నారు. సెప్టెంబర్ 20న నాన్నగారి పుట్టినరోజున ఆయన విగ్రహావిష్కరణ చేసిన తర్వాత అదే రోజున ఈసినిమాను స్టార్ట్‌చేశామన్నారు.. అపుడే మా నమ్మకం నిజమైందన్నారు. విజయవంతంగా విడుదల చేశామని, అనుకున్న సమయానికి పూర్తిచేయ టానికి కారణం కీరవాణిగారే అని అన్నారు.. మా అందరినీ ప్రోత్స హిం చారని, అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని ఆషికా రంగనాథ్ తదితరులు మాట్లాడారు.




# ఇండస్ట్రీ, వెబ్, మీడియా అంతా సమష్టిగా పనిచేయాలి

సంక్రాంతి సినిమాల విడుదలపై ఇప్పటికి కూడ కొనసాగుతున్న కొన్ని అంశాల గురించి అదేవిధంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, గిల్డ్ నుంచి కొంతమంది ప్రొడ్యూసర్స్ సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంగతి తెలిసిందే. ఈసంధ్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు మాట్లాడుతూ, ముఖ్యమైన



విషయాలను మీడియాతో షేర్‌చేసుకోవటానికి ఏర్పాటు చేయటమైందన్నారు. సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ నుంచి టీజీ విశ్వప్రసాద్ గారు వివేక్‌గారు, హీరో రవితేజగారు ముందుకొచ్చి తమ రిలీజ్‌డేట్ను ఫిబ్రవరి 9కి మార్చుకోవటం జరిగిందన్నారు. ఇపుడు అదే ఫిబ్రవరి 9కి భైరవకోన తమ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసిందన్నారు.. ముందు ఈ విషయం చాంబర్ నోటీసుకు రాలేదని, వచ్చిన వెంటనే ఏ కంటైన్మెంట్స్ అనిల్ సుంకర, రాజేష్ గార్లతో మాట్లాడటం జరిగిందన్నారు. వారు కూడ ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్ను ఒక వారం రోజులు అంటే ఫిబ్రవరి 16కి మార్చుకోవటం జరిగిందని తెలిపారు. సమస్యలన్నింటిపైనా మరో రెండు రోజుల్లో ఈసి మీటింగ్ పెట్టుకుని సమస్యలు అన్నటికి పరిష్కారాలను తీసుకుని మళ్లీ అతి త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిగారిని కలిసి దీని గురించి చర్చించటం జరుగతుందన్నారు. సిఎంగారు స్పందించిన విధానానికి ధన్య వాదాలు తెలువుతున్నా మన్నారు. కార్యక్రమంలో తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూ సర్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్న కుమార్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వివేక్ కూచిభొట్ల, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్ రాజేష్ మాట్లాడారు.



న్యూ ఫొటో షూట్ జాన్వీకపూర్

# 'ప్రేమికులు చూడాల్సిన సినిమా'

## 'ట్రూ లవర్' టీజర్ లాంచ్‌లో అతిథులు

మణికందన్, శ్రీ గౌరి ప్రియ , కన్న రవి లీడ్ రోల్స్‌లోనటిస్తున్న సినిమా ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ పసీలియన్,మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్నమైన ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు.. ఈసినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీం ప్రొడక్షన్‌పై స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ ప్రజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఫిబ్రవరి 14న సినిమా రిలీజ్ కానుంది.. సోమవారం



టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, సినిమాను చూపించేది కెమెరాకన్నుతో కాబట్టి మా మీడియా కెమెరామెన్, వీడియో గ్రాఫర్స్ ఫ్రెండ్స్ ద్వారా ట్రూలవర్ సినిమా టీజర్, రిలీజ్ చేయించామని అన్నారు. నేను, మారుతి డబ్బింగ్ సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేశామన్నారు. ట్రూలవర్ ఫస్ట్ కాపీ చూసి తెలుగులో మనమే చేద్దామని అనుకున్నామన్నారు. దర్శకుడు ప్రభురామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించారన్నారు. ఈసినిమా తమిళంతోపాటు తెలుగు, కన్నడ, అన్ని భాషల్లో హిట్ అవుతుందన్నారు.. శ్రీగౌరి ప్రియకు ఈసినిమా మంచి పేరు తీసుకురావాలన్నారు.. ఈసినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 9న విడుదల కానుందని తెలిపారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, దర్శకుడు తను చూసి లైఫ్‌నే తెరకెక్కించాడని అన్నారు. తమిళంలో ఫిబ్రవరి 9న రిలీజ్ అవుతున్న ట్రూ లవర్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైలాగ్స్, లిరిక్ రైటర్ రాకేందు మౌళి, దర్శకుడు ప్రభురామ్, హీరోయిన్ శ్రీగౌరి ప్రియ, హీరో మణికందన్ తదితరులు మాట్లాడారు.

# టీనేజ్ డ్రామాగా 'మ్యాజిక్'

యువ ప్రతిభను ప్రోత్సహించటంతో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎపుడూ ముందు ఉంటుంది.. గత ఏడాది ఎందరో కొత్త వారిని పరిచయం చేసి మ్యాడ్ చిత్రానిన రూపొందించి విజయం అందుకుంది.. ఇపుడు మరోసారి అలాంటి మ్యాజిక్ చేయటానికి సిద్ధమైంది.. జెర్సీ వంటి క్లాసికల్ సినిమా తర్వాత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పలువురు కొత్తవారిని ప్రధాన పాత్రల్లో పరిచయం చేస్తూ మ్యాజిక్ అనే సెన్సి బుల్ టీనేజ్ డ్రామాతో ముందుకు రావాలని నిర్ణయించారు.. ఈ కథ, త్వరలో జరగబోయే తమ కాలేజీ ఫెస్ట్‌కోసం ఒక ఒరిజినల్ సాంగ్‌ను కంపోజ్ చేయటానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ తిరుగు



తుంటుంది.. ఈసినిమాలో ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే ఎన్నో అంశాలుంటాయి.. గౌతమ్ తిన్ననూరి తాజా చిత్రం కోసం జాతీయ అవార్డులు గెలుచుకున్న సాంకేతిక నిపుణులు పనిచేశారు.. చిత్ర నిర్మాణంలో పాల్గొన్న ప్రతి టెక్నీషియన్‌ను ఈచిత్ర కథాంశం అత్యంత ఆకర్షణీయమైన అంశంగా మారింది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు వారి బిజీషెడ్యూల్స్ మధ్య కూడ ఈచిత్రాన్ని అద్భుతంగా మలిచారు. అనిరుధ్ సంగీతం అందించారు. అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరిపారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సాయి సౌజన్యతో కలిసి సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. 2024 వేసవిలో తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

# 'గేమ్ ఆన్' బిగ్ టికెట్ లాంచ్

గీతానంద్, నేహాసోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్... సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా గేమ్ ఆన్ మూవీ బిగ్ టికెట్‌ను నిర్మాత దిల్‌రాజు, నటుడు శ్రీకాంత్ హీరోలు ఆదిసాయికుమార్, అశ్విన్, తరుణ్ లాంచ్ చేసి సినిమా సక్సెస్ కావాలంటూ విషెస్ తెలిపారు.. ఆస్ట్రేలియాలో జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్, కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది.. ఈకార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. మాజీ భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్ హాజరయ్యారు.. ఈసందర్భంగా చిత్ర దర్శక, నిర్మాతలు మాట్లాడారు.. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. గేమ్ థీమ్‌లో సాగుతూ యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ ప్రేక్షకులను అలరిస్తాయన్నారు.




# థియటర్ నుంచి స్టైల్‌తో బయటకు వస్తారు..

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి... యోగేష్‌కుమార్ , సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. సిల్లీ మాంక్స్ అనేది కంటెంట్‌క్రియేటింగ్ కంపెనీ..మేం 24 కిస్సెస సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాం.. ఆ సినిమా యూత్‌ఫుల్ మూవీ అయినా మంచి మెసేజ్ ఉంటుంది.. అలాగే హ్యాపీ ఎండింగ్ సినిమా కూడ యూత్‌కు నచ్చేలా ఉంటుంది.. మెసేజ్ ఓరియెం టెడ్‌గా నిర్మించాం.. మేం పలు అంతర్జాతీయ ఫిలింఫెస్టివల్స్‌కు వెళ్తుంటాం.. అక్కడ సినిమాలను గమనిస్తుంటాం.. మేకింగ్, డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ ఎలా చేస్తున్నారనే అంశాలపై స్టడీ చేశాం... సినిమాలకు ప్రమో షనల్ యాక్టివిటీస్‌తోపాటు డిస్ట్రిబ్యూషన్ కూడ చేశాం.. మా వింతగాథ వినుమా, జార్జిరెడ్డి సినిమాలు చేశాం.. ఇపుడు హ్యాపీ ఎండింగ్ మూవీ ప్రాజెక్టు సెట్ చేసి అనుకున్న బడ్జెట్‌లో కంప్లీట్ చేశాం.. కొత్త హీరో కాబట్టి రిలీజ్ తర్వాత మూవీకి వచ్చే రెస్పాన్స్‌ను బట్టి బిజినెస్ చేయాలనుకుంటున్నాం. ఒక సినిమాకు కథ ఇంపార్టెంట్, ఇతర అంశాలు ఎలా ఉన్నా, కథ బలంగా ఉంటే ముందుకు వెళ్లొచ్చు.. హ్యాపీ ఎండింగ్ మూవీ కథలో పొటెన్షియాలిటీ ఉంది. ఈ కథ మీద నమ్మకం పెట్టుకున్నాం.. కొంత ఖర్చు అటూ ఇటూ అయినా రిస్క్‌చేశాం.. ఒక వర్త్‌ఫుల్ సినిమా చేశామని అనుకుంటున్నాం.. హ్యాపీ ఎండింగ్ మూవీ చూస్తే మీరు ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఒక ఆలోచనలో పడతారు.. యష్ మంచి ఆర్టిస్టుకాబట్టి బాగా పెర్ఫార్మ్ చేశాడు.. తన క్యారెక్టర్‌లో ఎమోషన్‌ను చూపించాడు.. హీరోయిన్ కూడ థియేటర్ నుంచి వచ్చిన ఆర్టిస్టే ఆమె నటనకూడ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ యంగ్ టీం కాబట్టి మీ ఎంకరేజ్‌మెంట్ కావాలని కోరుతున్నాను.. ఏషియన్ వారి ద్వారా మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి ఓటిటి తీసుకొచ్చే ఆలోచన ఇపుడు లేదు. రైటర్స్ టీం ఉంది.. వారితో మంచి స్క్రిప్టు చేసి అది సంతృప్తిగా ఉంటేనే కంటెంట్ మేకింగ్‌కు వెళ్తుంటాం, సినిమాల్లోనూ అదే ఫాలో అవుతుంటాం..



# 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి'.. కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల కానుంది.. సోమవారం ఈచిత్రం నుంచి పన్నెండు గుంజల పందిర్ల కిందా.. అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ములచే విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. దర్శకుడు కుమారస్వామి నాకు చాలా కాలంగా తెలుసు అని అన్నారు. బాగా కష్టపడి పనిచేసే వ్యక్తి అన్నారు. ఈపాటను చూస్తుంటే తెలంగాణ మట్టివాసన కన్పిస్తోందన్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం, పెద్దింటి అశోక్‌కుమార్ సాహిత్యం ఆకట్టుకున్నాయన్నారు.. ప్రతి పెళ్లిలో ఈ పాట విన్పిస్తుందని అనుకుంటున్నానని అన్నారు.. చైతన్యరావు నటన చలా నాచురల్‌గాచేస్తున్నారని అన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, హీరో చైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ పెద్దింటి అశోక్‌కుమార్ తదితరులు మాట్లాడారు.



## ఛాలెంజింగ్‌గా అన్పించింది

సుహాస్ హీరోగా నటిస్తున్న 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతోంది శివానీ నాగరం..ఈ చిత్రాన్ని జీఎ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకుడు.. ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ శివాని నాగరం మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే..

అంబాజీ పేట మ్యారేజి బ్యాండు లాంటి మంచి మూవీతో టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.. ఒక పెద్ద బ్యానర్‌లో మంచి టీం ఉన్న సినిమాతో పరిచయం కావటం హ్యాపీగా ఉంది.. ఈసినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నా.. టీం అంతా పూర్తి పాజిటివ్‌గా ఉంది.. మాది హైదరాబాద్,.. ఈసినిమా కోసం ఫస్ట్‌టైమ్ మరో ఊరికి వెళ్లాను.. షూటింగ్ అంతా హ్యాపీగా జరిగింది.. 75 రోజుల పాటు అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో ఉన్నాం.. అక్కడి వాతావరణ చాలా బాగుంది.. ఈ మూవీలో మామూలు తెలుగు భాషలోనే మాట్లాడాను.. ఆడిషన్ ద్వారానే ఈసినిమాలో అవకాశం నాకు లభించింది.. ఫస్ట్‌డే షూటింగ్ వరకు నేనే హీరోయిన్ అని నమ్మలేపోయా.. మంచి స్క్రిప్టుతో హీరోయిన్‌గా ఎంట్రీ కావటం నిజంగా లక్కీగా అన్పించింది.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ పేరు లక్ష్మి, ఇందులో కొన్ని ఎమోషనల్ సీన్స్ చేయటం ఛాలెం జింగ్‌గా అన్పించింది.. షూటింగ్‌కు ముందు నెలరోజుల పాటు ముందుగానే ప్రిపేర్ అయ్యా.. ప్రతి డైలాగ్ నేర్చుకున్నా.. ఇంకా పర్ఫెక్ట్‌గా చేయాలని ఉండేది.. ఈ ప్రిపరేషన్‌తో సెట్‌లో నటించటం కష్టంగా అన్పించ లేదు.. రియల్ లైఫ్‌లో నేను కూచిపూడి డ్యాన్సర్‌ని.. పిల్లలకు సంగీతం నేర్పిస్తూ ఉంటా.. అయితే ఈసినిమా పాట పాడటానికి, డ్యాన్స్ చేయటానికి అవకాశం రాలేదు.. యాక్టింగ్ గురించి మొదట్లో తెలియదు.. ట్రైనింగ్ తీసుకున్నా, సుహాస్‌తో వర్క్‌చేయటం హ్యాపీగా అన్పించింది.. కంఫర్ట్‌గా ఉండేది. తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్ అయితే షూటింగ్స్ త్వరగా చేసుకోవచ్చు.. డైరెక్టర్‌గా ఈచిత్రంలో ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉండేలా తీర్చిదిద్దారు.. ప్రతి క్యారెక్టర్ బ్యూటిఫుల్‌గా ఉం టుంది.. హీరోయిన్ గానే కాదు కథలో కీలకంగా ఉండే నటిగా ప్రతిభ చూపించే అవకాశం ఉండే క్యారెక్టర్స్ కూడ చేయాలను కుంటున్నాను.. అవి కథలో అలా వచ్చి వెళ్లేవి కాకుండా ఇంపాక్ట్ ఉండే రోల్స్ అయితే ఓకే చేస్తా.. ఎపిలో ప్రమోషనల్ టూర్ చేశాం.. ప్రజలు చూపించిన అభిమానం మర్చిపోలేను. ఎంతో ప్రేమ చూపించారు.. ట్రైలర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలో నేను చేసిన లక్ష్మి క్యారెక్టర్‌కు మంచి పేరువస్తుందని ఆశిస్తున్నా.. కొన్ని కొత్త ఆఫర్స్ వచ్చాయి. కానీ ఇప్పటిదాకా మరే మూవీ ఒప్పుకోలేదు.. సావిత్రి, శ్రీదేవి, కమల్‌హాసన్, రజనీకాంత్, అల్లు అర్జున్, నాని, సుహాస్, వీళ్లంతా నా ఫేవరేట్ యాక్టర్స్.

